


# నా పెళ్ళి

పెద్దింటి రామమూర్తి & లక్ష్మణ్

చదువురాని మొద్దు కదలలేని ఎద్దు అంటారే. అదిగో సరిగ్గా ఆకోవలోకి చెందిన వాడిని నేను అలాగని బొత్తిగా చదవటం రాయటం రాదనుకొనేరు. రాకపోతే నా ఈ కథ మీకెలా చెప్ప కలుగుతున్నాను?

అవి నన్ను పెళ్లిచేసుకోమని మా బామ్మ పోరే రోజులు. కాని నేను మటుకు ఎన్ని సంబంధాలు తీసుకొచ్చినా, తిరగకొట్టేయ సాగాను. నా ప్రవర్తన అర్థం కాకుండా ఓరోజు మా బాబాయి (వరసకులెండి) ఒకడు నామీదపడి భోరుమని ఏడిచి బోరు కొట్టించేసాడు. ఏం ఇంగ్లీషుపదాలు కూడా వేస్తున్నాడే అనుకొంటున్నారా?

మా బామ్మకి వచ్చు ఇంగ్లీషు. పని వాళ్లను పాలేర్లను పట్టుకొని—

'ఇడీ్లి యట్టు' అని తిట్టేస్తుంది. ఆమె ఉద్దేశ్యంలో అది ఇడియట్.

మా బాబాయి అసలు నా పెళ్లిపైన ఇంత శ్రద్ధ తీసుకోడానికి కారణం వుంది. నాకివ్వబోయే యాభై వేల రూపాయల కట్నంలో...నోరుజారాను, కట్నం అంటే పట్టుకుంటారు నాబోటి - ఇదే భార్యపోష ణార్థమ్మై ఇచ్చే డబ్బులో ఆయనకో ఐదు రూపాయలు కావు వేలు వస్తుందిట. అది ఎలానో ఆ రాజకీయాలేమిటో తెలియదు. ఇంక ఆయన ఏడుపు ఆపకపోతే ఇద్దరం ఆ కన్నీటి వరదలో కొట్టుకుపోయేలా వున్నా మని నా మనసులోని మాట కాస్తా చెప్పేసాను.

నేను పెళ్లంటూ చేసుకుంటే కాలేజీలో చదివిన అమ్మాయినే చేసుకుంటాను. లేక పోతే పెళ్లే వద్దు. ఆజన్మ బ్రహ్మ చారిగానే వుండిపోతాను అన్నా. మొన్న రేడి యోలో విన్న నాటకం సంభాషణ గుర్తు చేసుకుంటూ.

ఈమాట విని కొంచెం ఆశ్చర్య పోయాడు. వెంటనే సర్దుకొని నవ్వేసి 'దానికేం భాగ్యంరా' అన్నాడు.

అదే అక్కడే సరిగ్గా నాకు కోపం. నేను చెప్పే విషయాన్ని ఎవరైనా అంత త్వరగా ఒప్పుకుంటే నాకెందుకో సరిపడదు. అలా గని ఆలస్యం చేస్తే వూర్కోలేను.

'కాలేజీలో చదివితేనే చాలదు, డిగ్రీ కూడా వుండాలి' కొంచెం బింకంగానే అన్నాను.

దీనికీ సరే అన్నాడు.

ఈసారి ఆశ్చర్యంపోవటం నావంతయింది. అయినా త్వరగా లొంగిపోకూడదు.

అలా అని ఏ కోతినిచ్చివేస్తారేమో! అదేం కుదర్దు. చక్కగా కుందనపు బొమ్మలా వుండాలి, అన్నా. మొన్న ఉమెన్సుకాలేజీలో చూసిన అమ్మాయిని తలపుకు తెచ్చుకుంటూ.

ఇలాగాని నే చెప్పకపోతే—చదువుల సరస్వతనిచెప్పి తిరుపతి కొయ్యబొమ్మరంగులో వున్న అమ్మాయిని చేసేయగలడు.

'సరేరా నీకు కాలేజీలో చదివిన అమ్మాయిని, డిగ్రీ పుచ్చుకున్న అమ్మాయిని, అందమైన అమ్మాయిని ఇచ్చి పెళ్లిచేస్తాగా' నన్నాడు.

ముగ్గురెందుకులే ఒక్కరు చాలన్నాను ఆయన చెప్పేమాటను సరిగా అర్థం చేసికోకుండా.

అసలు కాలేజీ అమ్మాయిపై ఇంత మోజు ఎందుకంటారా. మోజు కాదండీ శపథం. అసలేం జరిగిందంటే—

పోయిన వేసవికాలం నేను 'అమ్మ' బామ్మ తిరుపతికెళ్లి బస్తీ చూద్దామని వచ్చేటప్పుడు మా బాబాయి ఇంట్లో రెండ్రోజులాగాము. నాకు దైవ భక్తి ఎక్కువ.

అందుచేత ఎలా వచ్చుంటానో మీరీపాటికి ఊహించే వుంటారు.

ఆవేళ నేను వూరు చూద్దామని వెళుతూంటే మా బామ్మ పిలిచి. 'ఒరేయ్! పిచ్చినన్నాసి. ఎండలో అలా వెడితే బుర్రవాడి పోద్రా' అని ఆముదం గుండుకు పట్టించింది.

అంతకుముందరే చల్లగా వుంటుంది కదాని నేను గుండుకు గంధం పట్టించాను. తెల్ల ప్యాంటు కాళ్లదగ్గర ఇరవై అయిదు ఇంచీల వెడల్పుది తొడుక్కున్నాను. అసలీ ప్యాంటు ఇంతకుముందు ముప్పై వుండేది. నేనే పట్టణం చూడటానికి వస్తున్నానని ఐదించీలు తగ్గించేసాను. ఓ గళ్ల షర్టు తొడుక్కున్నాను. కాలరు మాసిపోకుండా రుమాలు అదీ గళ్లదే పెట్టాను. బూటు కూడా తొడిగి కొత్తగా కొన్న మేజోళ్లు కనబడాలని ప్యాంటు పైకి మడిచాను. మీరే చెప్పండి ఇందులో ఏం తప్పుందో.

నేలా ముస్తాబయి బయటకు నడిచానో లేదో బామ్మ వెనక్కు పిలిచి 'ఎండగా వుంది రా చలవ జోళ్లు పెట్టుకోరా పిన్నదిలే ఫర్వాలేదు' అని నల్ల కళ్లద్దాలందించింది.

అచ్చం పెళ్లికొడుకులా వున్నావురా అని మురిసిపోయింది. నాకు సిగ్గేసి 'ఫో బామ్మా' అన్నాను

సిగ్గుపడకుండా వుండటానికి నేనీకాలం నాటి కాలేజీ అమ్మాయినా. నీ పెళ్లిచూసి ఏకంగా పైకి పోతాన్రా అంది బామ్మ.

అలా నేను తిరుగుతూంటే ఒకచోట గుడారాలు కన్పించాయి. అక్కడందరూ రంగు రంగుల చీరలతో పెదవులకు రంగులు మొహాలకు రంగు పౌడర్లు పులిమి కొందరు కూర్చున్నారు. కొందరు మగవాళ్లు కంగారుగా తిరుగుతున్నారు.

ఏదయినా సినిమా తీస్తున్నారేమో అనుకున్నా.

పక్క నోకాయనను అడిగితే చెప్పాడు.

సినిమా తీయటంలేదు డ్రామావేయటం లేదు. అక్కడుండే వాళ్లు నిరాహారదీక్ష చేస్తున్నారు. సత్యాగ్రహం చేస్తూ ఈ పెదవులకు రంగులు బుగ్గలకు రంగులు ఎందుకో నాకేం అర్థం కాలేదు.

'అయినా ఆహారం లేకుండా సోష పోరుటండీ?' కుతూహలం అణచుకోలేక అడిగేసాను.

'అహ్హాహ్హాహ్హా' ఆయన నవ్వాడు.

అది రిలే హంగర్ స్ట్రైకు నాయనా! దాని కిటుకు నీకింకా తెలియదు.

ఉదాహరణకు నువ్వు నేనూ సత్యాగ్రహం చేస్తున్నామనుకో. నువ్వు మొదట సుష్టుగా భోంచేసి వచ్చి కూర్చోవాలి.

భుక్తాయాసంతో కూర్చున్నా అది అలసట చెందినట్లు భావిస్తారు జనం. అయితే దీనికి 'బొజ్జ' కలవారు పనికిరారు.

ఓ నాలుగు గంటల తర్వాత నేను భోంచేసి వస్తాను. నువ్వులేచి తిండి తినటానికి పోవాలి. ఇదీ వరస.'

నాకు చాలా నచ్చింది. ఎలాగైనా ఈ బస్తీవాళ్లు తెలివి గలోళ్లు. అయితే ఇవెందుకు చేస్తున్నట్టు?

'పిచ్చివాడా' నవ్వాడాయన. ఎందుకు చేస్తున్నారో వాళ్లనే అడిగిచూడు ఎవ్వరికి తెలియదు.

"మరి లాభం?" ప్రశ్నించాను.

'రేపు పొద్దున నీపేరు పేపర్లో పడుతుంది. తర్వాత ముందు ముందు మంత్రి పదవులకు అదో క్వాలిఫికేషన్'

అలా నడుస్తూ వెళుతున్నాను.

ఓ చోట భూతంలాటి కట్టడం కన్పించింది.

కొంచెం పరకాయించి చూసాను. అదో ఆసుపత్రి. అన్నట్టు ఆసుపత్రి అంటే గుర్తుకొచ్చింది.

కొంతకాలం క్రిందట బామ్మ విపరీతంగా నీరసపడిపోయింది. డాక్టరుకు చూపించాము.

రక్తం చాలదు. ఆసుపత్రిలో చేరుస్తే రక్తం ఎక్కిస్తామన్నారు.

మా బామ్మ మాట వినగానే కలవరపడిపోయింది. రక్తం ఎక్కిస్తామన్నందుకు కాదు ఏ తక్కువ కులంవాడి రక్తం ఎక్కిస్తారోనని. శుద్ధంగా మడికట్టుకున్న బ్రాహ్మడి రక్తం ఎక్కిస్తారని చెప్పి ఒప్పించడానికి బ్రహ్మప్రళయం అయింది.

ఆసుపత్రిలో చేర్చి రక్తం ఎక్కించారు.

అదే ప్రారబ్ధమో ఎన్నిసార్లు రక్తం ఎక్కించినా చాలటంలేదు.

డాక్టరు కంగారుపడిపోయాడు; మా విషయం సరేసరి.

డాక్టరు ఒక్కక్షణం స్థిమితంగా ఆలోచించి మా బామ్మను లెమ్మన్నాడు. మాకేం అర్థం కాలేదు. ఏంచేస్తాడో అని వూపిరి బిగపెట్టి చూడసాగాం.

గబగబ పక్క దులిపాడు. నల్లులు.

అవునండీ అచ్చు తప్పుకాదు. పక్కనిండా అటూ ఇటూ పరిగెడుతూ నల్లులు.

అప్పటినుంచి మా అందరికి ఆసుపత్రి అంటే తగని భయం!

అలా అలా తిరిగి ఇంటికి వస్తున్నాను.

దారిలో సత్యాగ్రహం చేసే పిల్లలను చూద్దామని అటువైపుగా వచ్చాను. ఎదురుగా ఒక అమ్మాయివస్తూ నన్ను చూసి కిసుక్కున నవ్వింది. మొదట్లో నన్ను చూసి కాదేమో అనుకున్నాను. కాని నలుగురితో చెప్పి నన్ను చూపించటంతో ఆ నవ్వులు నన్ను గూర్చేనని అర్థమయిపోయింది.

అందరూ కిచకిచమన్నారు కోతుల్లాగ.

నాకు బోల్డు కోపం వచ్చేసింది.

వెంటనే శపించేసాను. పిళ్లందరూ గోషి

కలుగా మారిపోయి నాచుట్టూ తిరుగుగాక! నేనే అబద్ధం చెప్పనివాడినవుతే నామాటలు నిజమవుగాక.

కొంచెం బిగ్గరగానే అన్నాను.

వాళ్లింకొంచెం నవ్వారు. కాని నేను శపించినట్లు జరగలేదు. ఓహో జ్ఞాపకం వచ్చింది. నేను రెండుసార్లు అబద్ధం చెప్పాను. ఒకసారి రామిగాడి గోలీలు దాచేసి పోయిందని చెప్పాను. ఇంకోమాటు బాబాయి నీకు లెక్కల్లో మార్కు లెన్నిరా అంటే సున్న అని చెప్తే నామోషి అని రెండు మార్కులని చెప్పాను.

అంతే ఆవేళ పెద్ద శపథం పట్టేసాను.

చేసుకుంటే కాలేజీలో చదివిన అమ్మాయిని చేసుకుంటాను. పోనీ నన్ను చూసి నవ్విన అమ్మాయినే చేసుకుందామనుకుంటే, ఔరా! పెళ్లి కాకముందే నవ్వినది ఇక పెళ్లయింతర్వాత ఏం చేస్తుందో!

ఇదీ కారణం!

వారం రోజులకల్లా మా బాబాయి వచ్చాడు. వూర్కే రాలా. సంబంధం కుదుర్చుకొని మరీ వచ్చేసాడు.

'రేపు ఆదివారం పెళ్లిచూపుల్రా' అన్నాడు.

ఇంతిదిగా వివరించేసుకున్నారన్నా మనసులో సందేహంగా వుంది.

'అమ్మాయి పేరేమిటి? ఎలా వుంటుంది?'

'ఆగరా ఆగరా వస్తున్నా. పేరు సురేఖ. మనిషికూడ రేఖలాగే సన్నగా పొడుగా అందంగా వుంది. కొంచెం మెల్లకన్నునుకో.'

'మెల్లకన్ను చాలా అదృష్టం' బామ్మ వినకేసుకొచ్చింది. మెల్లకన్నుతో ఎలా అందంగా వుంటుందో వూహించుకోలేకపోయాను.

'ఇక చదువా' బాబాయి అందుకున్నాడు.

'మెట్రిక్కు ఆనర్సు, పి.యు.సి.ఆనర్సు, బియస్సీ ఆనర్సు.'

ఎంత బాగా చదివిందో అన్నిట్లో ఆనర్సులే, సంబరపడ్డాను.

'మరి ఆ అమ్మాయి పేరు పక్కన తోకలాగ అన్ని చదువులు వున్నాయే నాకు లేదని తెలుసా' సందేహం కాస్త బయట పెట్టాను.

'పేరు కెందుకురా. మనిషికుందిగా తోక చాలు' అన్నాడు.

# నా పెళ్లి

నాకు విపరీతమైన కోపం వచ్చేసింది. పోన్లే పెద్దవాడు. పైగా పిల్లను చూసి పెడ్తాడుకదా అని వూరుకున్నాను.

ఓ అరగంట నాకు చెప్పవలసిన మాటలు చెప్పి రెండుకప్పుల కాఫీలు నాలుగు పేకట్ల సిగరెట్లు తాగేసి వూదేసి చక్కాపోయాడు.

రెండురోజులు అతి భారంగా గడిచాయి.

రేపే పెళ్లిచూపుల కెళ్లేది.

ఆవేళ రాత్రి పడుకున్నానని మాటేగాని తలనిండా ఒకటే ఆలోచనలు. అకస్మాత్తుగా నాచేయి గడ్డం మీద పడింది. గరుగ్గా తగిలింది.

గడ్డం చేసుకోవాలి.

నాకేదయినా ఆలోచన తట్టిందా ఇక అది అయ్యేదాక నిద్రపట్టదు. లేచి మేడపైనుంచి కిందికి దిగివచ్చాను. టంగుమని పక్కింటి గడియారం కొట్టింది. లైటు వేసుకొని గడ్డం గీయసాగాను. పూర్తయింది. మళ్లీ పక్కింటి గడియారం టంగుమని గంట కొట్టింది. టైమెంతయిందో తెలియలేదు. ఇందాకకూడా ఒకసారే కొట్టిందికదా. ఇప్పుడు విన్నది ఒంటిగంటదా లేకపోతే ఒంటిగంటన్నరదా? పోనీ ఇంట్లో గడియారం చూద్దామా అంటే ఆది రోజుకు రెండు మాట్లు మటుకే టైము సరిగా చూపిస్తుంది. పోనీనేనైనా ఓ చేతి గడియారం కొందామా అనుకుంటే మా బామ్మ అడ్డు తగిలింది. 'ఎందుకురా అబ్బీ. రేపు మీ అత్తారింటివాళ్లెలాగూ పెడ్తారుకదా' అని ఆశపెట్టి కొన్నియకుండా చేసింది.

అయినా పెదవాళ్లకు దూరాలోచన ఎక్కువ సుమండీ!

అది దురాలోచన అని పిల్లను కన్న వాళ్లభిప్రాయం.

అద్దంలో చూసుకొని బాగుందనిపించిం తర్వాత మేడపైకి వెళ్లి పడుకున్నాను.

కాని నిద్ర పట్టందే!

నా అంత అందగాడు ఈ లోకంలో వున్నాడాని మీసం దువ్వుకుంటూంటే ఓ అనుమానం పుట్టింది.

మరీ ఇంతింత మీసాలతో రవుడిలా వున్నానా?

మళ్లీ కిందకు దిగివచ్చి కత్తెర తీసుకొని మీసం జాగ్రత్తగా చేసుకోసాగాను.

ఇంతలో పుసుక్కున కరెంటు కాస్తా పోయింది.

అరగంట చూసాను. ఎంతకూ రాలేదు. ఇలా కాదని చీకట్లోనే (వెన్నెల వెలుతురు పడుతూవుంది లెండి) చేసుకోసాగాను. ఇంతలో ఓ జంతువు ఎలుకనుకుంటా నాచేతిమీదించి దూకి పారిపోయింది. ఉలిక్కిపడ్డాను.

చేయి, చేయితోపాటు వేళ్లు, వేళ్లతో పాటు కత్తెర వణికాయి. నా మీసం ఒళ్లో తొణికిపడింది. పని అంతటితో ఆపి పడుకున్నాను.

తెల్లవారి లేచి చూద్దును కదా. హతోస్మి!

ఓ వైపు మీసం వుంది. ఇంకో వైపు లేదు.

కోపం వచ్చి మొత్తం మీసం తీసేసాను. తరువాత అద్దంలో నా మొహం చూసుకోవానికి నాకే సిగ్గేసిందంటే నమ్మండి.

ఆవేళ మా బామ్మే స్వయంగా తలంటు పోసింది.

కొత్తబట్టలు వేసుకోమంది. తొమ్మిది గంటలకంతా మా బాబాయి ప్రత్యక్షం. వచ్చినప్పటినుంచి బయల్దేరాలి అని ఒకటే కంగారు పెట్టేసాడు. భోజనం కూడా సరిగా చేయనివ్వలేదు. సగం మజ్జిగన్నంలో వుండగానే వర్జ్యం వస్తుందంటూ లేపేసాడు. మూడుగంటల పెళ్లిచూపులకు పది గంటలకే ఇంటినుంచి బయటకు లాక్కొచ్చాడు.

పక్కింటి పిన్నిగారమ్మాయి శకునం వచ్చింది.

కిటికీలోంచి నన్నుచూసి మా బామ్మ అమ్మతో,

'చూడవే వామనవుడు రాజుగారిలా ఆ మీసాలతో ఆ బట్టలతో దర్జాగా ఎలా వెలిగి పోతున్నాడో' అన్న మాటలు నా చెవిన బడ్డాయి. నేనందుకే కొత్త కళ్లజోళ్లు పెట్టుకో బామ్మా అంటే వినదు. 'మా తాతగారిదే పెట్టుకొని కాలం వెళ్లబుచ్చుతా' నంటుంది. పైగా దాంతో అన్నీ స్పష్టంగా కన్పిస్తాయట. అందు

కనేమో వెనకాలనుంచి నా లేని మీసాలను వర్ణించింది. పిచ్చిబొమ్మ!

నేనూ బాబాయి బస్సెక్కి పట్నం వెళ్ళాము.

అక్కడనుంచి కాబోయే మా మామ గారింటికి వెళ్ళాం. ఇల్లంతా గందర గోళంగా ఆడంగులతో పిల్లల ఏడ్పులతో సంతలా వుంది. మాకు కేటాయించిన కుర్చీలలో కూర్చున్నాము. కాఫీ ఫలహారాలు వచ్చాయి. దానికోసమే చూస్తున్నట్టు బాబాయి అంతా మేసేసాడు.

ఆ తంతు పూర్తయింది. పూర్తయిం దనటం కంటె మా బాబాయి పూర్తి చెసాడనటం సమంజసం. కతికితే అతకదని నన్ను కాఫీ ముట్టుకు అగ నివ్వాడు.

ఇంతలో అక్కడికి సన్నగా పొడుగ్గా వున్నమ్మాయి వచ్చింది. కట్టుబొట్టు బావుంది. మెల్లకన్నులేదు ఏమీలేదు. బాబాయి నన్ను ఏడ్పించటానికలా అన్నాడు భేష్ అని నా అంగీకారం తెలిపేంతలో ఆ అమ్మాయి చక చక గ్లాసులు పళ్లేలు అవి తీసుకెళ్ళటం జరిగింది.

ఏమిటీ! ఈ పిల్ల పనిమనిషా. ఇంకా నయం. తొందరపడి నోరు జారలేదు. అయినా వీళ్ళకూడా ఇంత సోగ్గా వుంటా రని నాకేం తెల్సు?

మామగారు ఇంతలో అమ్మాయిని తీసుకు రమ్మనటం, పిలుపుకోసమే కాచుకున్నట్లు అమ్మాయి రావటం జరిగింది. తిన్నగావచ్చి కుర్చీలో కూర్చోవటం చూసి ఈమే పెళ్లి కూతురని నిర్ధారణ చేసుకున్నాను.

కొంచెమేం ఖర్మ బాగానే వుంది మెల్లకన్ను. అదృష్టవంతురాలట కనా! చేతికి ఆరువేళ్ళేమో? లేదు. ఉన్న అదృష్టం చాలు.

మా బాబాయి మామగారితో ఏదో చెప్పటం అందరూ బిరబిరమని లోపలికి పోవటం జరిగాయి. నేను కూడా బాబాయి వెంట పోబోయాను. కాని ఆయన 'ఇద్దరూ మీ అభిప్రాయాలు అవి తెలుసుకోండి' అని చక్కాపోయాడు.

అక్కడ మేమిద్దరం మిగిలిపోయాము.

నా గుండెలో రాయి పడింది. అసలే కాలేజీ అమ్మాయి. ఇంతసేపు బాబాయి దగ్గరున్నాడు కాబట్టి సరిపోయింది. ఇప్పు

# నా పెళ్లి

దెలాగా?

ఎంతసేపటికి మామధ్యమాటలు పెగల లేదు. చివరికి నేనే సాహసించాను.

'మీ పేరు......' అంతకంటె ఇంకెలా ప్రారంభించాలో తెలియలేదు.

ఆ అమ్మాయి నవ్వింది.

ఛ తప్పు పనిచేసాను. పేరు తెలియ కుండా పెళ్లిచూపులకెలా వచ్చాడనుకోదూ. నా స్నేహితుడు లాజారాపును వాడి పెళ్లి చూపులరోజున వాడు వాడి శ్రీమతి ఏలా మాటాడుకున్నారో అడగవలసింది.

'సురేఖ' అందామ్మాయి.

'నా పేరు సుబ్బారావు' అడక్కుండానే చెప్పాను.

'మీకు వివాహంపై ఎలాటి అభి ప్రాయాలున్నాయి?' ఆ అమ్మాయి ప్రశ్న.

అన్యాయం! అక్రమం! మోసం! అసలు ఈ ప్రశ్న వేస్తుందనుకోలేదు. అందుకే జవాబు కూడా సిద్ధం చేసుకోలేదు. ఆక్రోశించింది మనసు.

అయినా బయటపడిపోకూడదు కదండీ!

'నా దేశంలో యువకుల్లో నిరుద్యోగ సమస్య పెరుగుతున్న ఈ కాలంలో ఇవాళ్టికి లాభసాటి ఉద్యోగం. పైగా దీనికి పూర్వపు అనుభవం ఎంత వుందీ అదీ అడగరు' నోటికొచ్చింది వాగాను. (ఈ మాటలు ఎవరో మాటాడుకుంటూంటే విన్నా) ఇంకేం అడుగుతుందో? భయంగా వుంది.

'మీరు రేడియో కార్యక్రమాలు వింటారా?'

'అమ్మమ్మ ఎంత మాట. అసలు నాకు విజయవాడ హైదరాబాదు స్త్రీల కార్యక్రమం అంటే చాలా ఇష్టం. అసలు నాకే కాదు ప్రతి మగాడికి స్త్రీలకు ప్రత్యేకమైన పత్రికలు, స్త్రీలకు మాత్రమే అనే సినిమాలు తప్పక చూడాలని వుంటుంది.' వూపు వూపేశాను.

'మీకు జేమ్సుబాండు సినిమాలు ఇష్టమా?'

పేరునుబట్టి అదేదో ఇంగ్లీషు సినిమాని వూహించాను. ఏదో తెలుగు సినిమాలను గురించి అడుగుతుందేమో నని కొన్ని సినిమాల పేర్లు కొందరి హీరో హీరోయిన్ల పేర్లు గుర్తు పెట్టు కున్నాను.

అసలు నాకు సినిమాల గురించి అసలు తెలీదు. చిన్నప్పుడేవో ఒకటి రెండు చూసి నట్టు జ్ఞాపకం. అది కూడా పూర్తిగా చూస్తే కళ్లు చెడిపోతాయని మా బామ్మ నన్ను మధ్యలోనే జో కొట్టేది.

కోరి కోరి ఆపద కొని తెచ్చుకున్నాను. వెయ్యబద్ధాలాడైనా సరే ఓ పెళ్లి చేసుకో మన్నారు కదా! (చెయ్యమన్నారా?)

'ఆమె సినిమాలు నాకు చాలా ఇష్టం. ఆమె పాటలంటే చెవి కోసుకుంటాకూడా'

సురేఖ ఏం మాటాడలేదు. ఏం మాట్లాడుతుంది లెండి.

ఆమె అన్నీ అడిగి నేను ఒక్కటీ అడక్కపోతే బాగుండదు.

'మీరు ఏ సినిమాలు ఎక్కువగా చూస్తూంటారు? తెలుగా?'

తెలుగు సినిమాలంటే నేను గుర్తు పెట్టుకున్న హీరోయిన్ల పేర్లు, సినిమాలవలన లాభాలు అవీ దంచేద్దా మనుకున్నారు.

కాని ఆమె 'నేను బ్లడీ తెలుగు సిని మాలు చూడను. వెధవ సెక్సుమయం. సెక్సు ఈజ్ నాట్ ఓన్లీ సీక్రెట్ బట్ సేక్రెడ్ ఆల్సో' అంది.

ఈ పదాలను జాగ్రత్తగా జ్ఞాపకం పెట్టుకొని రాస్తున్నా. నాకు అర్థం కాలేదు, అయినా అదేదో పెద్దమాటని వూహించాను. నాగుట్టు కాస్త రచ్చ బడే ట్టుందని మాట మార్చాను.

'మీరు కథలు రాయగలరా?'

మీరు రచయిత్రులా అని అడిగివుంటే బాగుండేది.

ప్చ్. ఏం చేస్తాం?

రాయనన్నట్టు బుర్ర అడ్డంగా వూపి ఏమన్నట్టు చూసింది.

'నాకు రచయిత్రులంటే మంచి అభి ప్రాయం లేదండి. ఇంట్లో భర్త కొంచెం కోప్పడ్డాడంటే, పేరుమార్చి పత్రికలలో దుమ్మెత్తిపోస్తారు. ఎందుకు రాశారన్నా రనుకోండి. స్త్రీ స్వాతంత్ర్యం, బానిసత్వం అని మొదలెట్టి, సీత, సావిత్రి అని వారం దరిని బయటకీడ్చి వాదించి వాదించి ఆఖరుకు చేతకాక ముక్కు చీదేస్తారు...'

ఇలా చెప్దామనుకుంటూంటే బాబాయి, మామగారు బావగార్లు చాలామంది బిల

ఖిలా వచ్చేసారు.

'ఏమా అభిప్రాయలు సరిపోయాయా?' ప్రశ్నించారు మామగారు. 'మీ అమ్మాయినే అడగండి' అంత చాతుర్యంలో ఎలా మాట్లాడోనో నాకు ఇప్పటికీ అర్థం కాలేదు.

'ఎలా అయినా ఈకాలం పిల్లలూ వారి అభిరుచులూ వేరే కదండి' మామ గారు

'అవునవును' బాబాయి వంత పాడాడు.

బాబాయి చాలా సంతోషంగా వున్నాడు. కట్నం అదీ కుదిరిందేమో!

'సాయంత్రం పిచ్చరుకు పోదామా' సురేఖ నుద్దేశించి అడిగాను. నాలో ఇంత ధైర్యం ఎలా వచ్చిందబ్బా.

కాని సినిమాకు సురేఖను పంపటానికి అత్తగారు సుతరామూ ఒప్పుకోలేదు.

నేనేమయినా ఎత్తుకు పోతానని భయ మేమో.

నా అత్తగారు మామగారు నా కళ్ల ముందరే కాబోయే అల్లుడనికూడా లేకుండా ఓ అరగంట కీచులాడుకున్న తర్వాత మా బావగారు మావెంట వచ్చే టట్టు ఒప్పందం కుదిరాక సురేఖను పంపటానికి ఒప్పుకున్నారు

తీరా బయలుదేరేముందు ఏ సినిమాకు పోవాలని తర్జన భర్జన. మా అత్తగారు వాళ్లు ఏ సంపూర్ణ రామాయణమో మహాభారతమో వెళ్లమంటారు. బావగారు మటుకు ఏదో అంకెలు చెప్పి పేరు చెప్పి దాన్నికి వెళ్లమంటారు నాకందులో 'లవ్వు' అనేమాట ఒక్కటే అర్థమయింది నేను సరేననటంతో అందరం దానికి ప్రయాణ మయ్యాము.

మా బావగారే ముగ్గురికి టికెట్లు తీసు కున్నాడు. ముగ్గురం వెనకాలుగా కూర్చు న్నాము. నాకేడుపొచ్చినంత పనయింది మా బావగారి పీనాసితనానికి కసితీరా తిట్టు కున్నాను. లేకపోతే మీరే చెప్పండి. బావగారు కదా అని కొంచెం మంచి ఖరీదయిన టికెట్లుకొని ముందు కూర్చోపెట్టనక్కర లేదూ. పైగా ముందు కూర్చోబోతే వెనక్కు పోదాం అంటాడు. ఒక కుర్చీలో కూర్చుందునుకదా తుంటికంతా ఏవో గుచ్చుకుంటున్నాయి. ఇంతకంటె మా ఎడ్లబండిలోని చాపలే నయం.

సినిమా మొదలయింది. నాకేం అర్థం కావటంలేదు. మొహాలైనా సరిగా కనబడ కుండా అందరి తలలు అడ్డం. కొంచెం వుసే వాళ్ల తలలు ఎలా దువ్వుకున్నారో ఆడవాళ్లు ఏం పూలుపెట్టుకొచ్చారో చూసాను. కొంచెంసేపు పక్క వాళ్ల మొహాల్లోకి చూసి వాళ్లెప్పుడు నవ్వు తున్నారో చూసి నేను అప్పుడు నవ్వ సాగాను.

ఇంతకూ తెరమీద ఏం జరుగుతుందో అని మునికాళ్లమీద లేచి చూడసాగాను. కాని సరిగ్గా చూడకుండానే వెనకాలవాళ్లు కూర్చో కూర్చో అని కేకవేయటంతో కూచోక తప్పిందికాదు.

నా బుర్రవంచి ముందున్నవాడి మెడ పక్కనుంచి చూసాను. రామ! రామ! ఆడా ళ్లంతా చిన్నచిన్న చెడ్డీలువేసుకొని గెంతు తున్నారు. నాకే సిగ్గనిపించింది. ఒకసారి చుట్టూ కలయచూసాను. మగవాళ్లకు సిగ్గులేదనుకుందాం. కానీ ఆడవాళ్లు కూడా ముందుకు వంగి మరీ చూస్తు న్నారు. సురేఖ కూడా ఇందాక సెక్సు, స్క్రెటు పాడు పరదేశం అన్నంది. ఇప్పుడో...నాకు సినిమా చూడ బుద్ధవలా నా కుర్చీకింద గడ్డి పీకుతూ కూర్చున్నాను ఎలా అయితేం సినిమా అయింది.

జనగణమణ పాట మొదలెట్టారు. నాలో దేశభక్తి పెల్లుబికింది. చిన్నప్పుడు మా పిలక శంకరం మాస్టారొకసారి జాతీయగీతం పాడలేదని తొడపాయసం పెట్టాడు. అది తలుచుకుంటూ తొడ రాచుకుంటూ గట్టిగా గొంతెత్తి పాడాను. అందరూ నావైపు చిత్రంగా చూస్తూంటే గర్వంతో ఇంకా గట్టిగా పాడాను. పాట ముగిసేసరికి హాలులో మేముగ్గురం తప్ప ఇంకొక పురుగుంటే ఒట్టు.

తర్వాత వారి దగ్గర నుంచి సెలవు పుచ్చుకొని నేనూ బాబాయి మా వూరి కొచ్చేసాము.

ఇంట్లో అడుగుపెట్టానో లేదో మా బామ్మ పరిగెత్తుకొచ్చి చారెడు ఉప్పుతో దిష్టి తీసేసింది ఏవో మంత్రాలు చదువుతూ. తరువాత 'ఉండ్రా అబ్బి బావిలో దీన్ని వేసేసొస్తా' అని వెళ్లింది.


'ఎందుకు బామ్మా బావిలో పార బోయటం? ఆ ఉప్పు చారోల్లకి పనికి రామా!' నేనెప్పుడూ పొదుపును గురించి రేడియోలో వింటూంటాను

కాని నామాట బామ్మ ఎప్పుడు వినింది కనుక?

తరువాత ఓ రెండు నెలలకంతా శుభ ముహూర్తాన పెళ్లి జరిగి పోయింది.

ఫెళ్లున జరిగిందని వాళ్లన్నారు. ఏడ్చినట్టు చేసారంది బామ్మ.

మా మామగారు మరీ పీనాసి. పొద్దున ముహూర్తం. సాయంత్రం అప్పగింతలు, ఒక్కపూట భోజనంతో పెళ్లయిందని పించాడు.



ఆరోగ్య అనారోగ్య
పరిస్థితులలో మహిళలు
ఆరోగ్య సౌభాగ్యములకు ఆధారపడునది
లోధ్ర
60 సంవత్సరముల పైగా ప్రసిద్ధినొందినది


కేసరి కుటీరం
(ప్రైవేట్) లిమిటెడ్
రాయపేట, మద్రాసు-14
ఏజెంట్లు:
సీతారామ జనరల్ స్టోర్సు (ఏజన్సీస్)
విజయవాడ. సికిందరాబాదు. మధుర.
బరహంపురం. బెంగుళూరు

ఎలెక్ట్రిక్ & రేడియో
ఇంజనీరింగ్ కోర్సు
ఎలెక్ట్రికల్ ఇంజనీరింగ్, రేడియో రిపేరింగ్, అసెంబ్లింగ్, ఎలెక్ట్రికల్ సూపర్‌వైజరీ, వైరింగ్ వగైరాలకు సమగ్రమైన గైడ్ (800 బొమ్మలు గలది).
రు. 12-50. వి. పి. పోస్టేజి రు. 2.
SULEKHA BOOK DEPOT
(E) ALIGARH.

తెల్లవెంట్రుకలుండవు
పొగడడం మాకు ఇష్టంలేదు. కానీ మా "కేశ్ రంజన్" ఆయుర్వేదిక్ సెంటెడ్ ఆయిల్ తెల్ల వెంట్రుకలను నల్లగా మార్చును. మొదట తెల్ల వెంట్రుకలు నల్లవిగామార్చి, అటుపైన నల్లని వెంట్రుకలే వచ్చును. ఈ ఆయిల్ జ్ఞాపకశక్తి, కంటిచూపువృద్ధిపరచును. లాభంపొందినవారు 1000 పైగా మాకు వ్రాసియున్నారు. లాభం లేకున్న డబ్బు వాపసు. ధర రు. 10/-
Western India Co., (S N.)
P.O. Katri Sarai (Gaya)

# నా పెళ్లి

నా పెళ్లి ఇంతటితో ఆగలేదు. అసలు కథ ముందే వుంది.

ఆ రాత్రే శోభనం కూడా ఏర్పాటు చేసారు. నేను పరుపుమీద మహావిష్ణువు పోజు పెట్టి పడుకున్నాను దర్జాగా. మరి కొంతసేపటికి గదిలోకి సురేఖను పంపి తలుపేసారు అమ్మలక్కలు. ఆమెగారు ఎంతసేపూ తలుపు దగ్గర నిల్చుంటానంటుందేగాని ముందుకొక అడుగువేయందే. నాకు విసుగొచ్చేసింది. కాని ఇలాటి సమయాల్లో విసుగు చూపించకూడదట. మగ మహారాజును నేనే చొరవ చూపించాలి.

మగాళ్లకు మాత్రమే !

అయినా ఈ ఆడవాళ్లు రేడియోల్లో, పుస్తకాల్లో, ప్రతిదాంట్లో సమాన హక్కు, సమానత్వం కావాలని ఉపన్యాసాలిస్తారుగాని మనతో అన్నిట్లో వాళ్లెం పోటీ చెయ్యగలరు చెప్పండి?


మగవాళ్లకు మాత్రమే అన్నా కాబట్టి ఆడవాళ్లు చదివే వుంటారు. వెంటనే మర్చిపొమ్మని ప్రార్థన.

'కమ్మ...కమ్మ...మై డీరు..' ప్రారంభించాను.

రమ్మ రమ్మ అన్నా బాగుంటుంది. అరె తెలుగు ఇంగ్లీషు ఒకేలా వుందే!

'కమ్మ మై సైడు డార్లింగూ' మళ్లీ అన్నా.

బాబోయ్! బచ్చెట్టు
సూది గుచ్చాడు - డాక్టర్!!



ఏమిటో డార్లింగు. గోంగూరలాగ. సరిగా నోరు తిరగందే! పది రోజులనుంచి కంఠతా పట్టినా సమయానికి ఒక్కటీ గుర్తుకొచ్చి చావటం లేదు.

అయినా ఇంగ్లీషు వచ్చినట్టు నటించొద్దా! తప్పదు మరి,

మె...మె...మా...మే ... మై హార్టు మెల్ట్స్...

అమ్మయ్య మాటాడేశాను.

అయినా ఎంతకూ రాదే. దగ్గరకు వెళ్లి మొహం పైకెత్తాను.

నాది కాదు సురేఖది.

కళ్లనిండా నీళ్లు. కంగారుపడ్డాను. నేనేమీ అనలేదే.

ఇంగ్లీషుకూడా బానే మాటాడానే, తప్పులు పట్టేసిందా ఏమైనా ?

'మోసం జరిగిపోయింది...' వెక్కిళ్ల మధ్యంది.

నా గుండె గుభేలుమంది నా సంగతి తెలిసిపోయిందా ?

ఎవరు చెప్పుంటారప్పుడే. బాబాయి గాడే అయ్యుంటాడు.

'నన్ను మోసంచేసి...' ఆగింది.

పెళ్లి చేసుకున్నావు దుర్మార్గుడా. ఆడపిల్లల జీవితంతో ఆటలాడుతావుటా అంటుందా.

'నన్ను క్షమించు' కిటికీవైపు నడిచాను.

'నన్ను విడిచిపోకండి' అంది ఏడుస్తూ.

నాకేం అర్థం కావటంలేదు. ఇన్నాళ్లు ఈ రోజు ఎప్పుడొస్తుందా అని కాచుకున్న నేను ఈరోజు త్వరగా గడిచిపోతే బాగుండున్నా భగవంతుడా అనుకున్నాను.

పూర్తిగా ఏడ్చేసినా బాగుండును మధ్య మధ్య ఏడుపులతో అసలర్థం కావటం లేదు.

కొంచెం ధైర్యం చిక్కబట్టుకొని 'అసలేమయిందో చెప్పు' అనునయంగా అన్నాను.

నాకు తెలుసు ఏమని తిడుతుందో. అయినా అడిగాను. 'నేను చదువుకున్న దానినని అబద్ధం చెప్పి మీకిచ్చి పెళ్లి చేసారు. మీరు చదువుకున్నవారు. సంస్కారం...' ఇంకా ఏదో అంటూంది. కళ్లు తిరిగినట్టాయి అమాంతం మంచంమీద కూలబడ్డాను.